News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :238 | ఖమ్మం | శుక్రవారం, అక్టోబర్ 2, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు
# రెండు డీఏలు



- ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త
- 2 డీఏలు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం
- కరవు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలి
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు
- త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లించాలని నిర్ణయం..
- డీఏలతో రాష్ట్ర ఖజానాపై 2,500 కోట్ల భారం..
- కరువు పరిస్థితులపై కేబినెట్ కీలక నిర్ణయాలు..

హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏలలో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి బకాయి పడ్డ ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తారు. దీంతో ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2500 కోట్ల భారం పడనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత తెలంగాణ సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ వానాకాలంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు ఉంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వివరాలు 2లో..



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

## కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా
# దిగజారుతుంది

- హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు
- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్
- అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తప్పుబట్టారు
- శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు



హైదరాబాద్

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. దిల్లీలో కిషన్? రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. హామీల గురించి అడిగితే కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారని, లోక్?సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మెప్పుకోసమే రేవంత్ రెడ్డి అలా మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదని, హామీలు అమలు చేసి మంచి పాలన అందిస్తేనే ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి వస్తుందని హితవు పలికారు. మతం, కులం, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటేనని, రాజకీయ వివరాలు 2లో..

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీప్కే వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు





## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత



## కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు



- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చాం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసింది
- సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై
# సస్పెన్స్



- వాటితో పాటు నిర్వహిస్తారా?.. ముందే నిర్వహిస్తారా?
- ఖైరతాబాద్ నియోజకవర్గ ఉపఎన్నికపై ఉత్కంఠ నెలకొంది
- ఓటర్ల తుది జాబితా ప్రకటించే వరకు ఉప ఎన్నికకు వెళ్లే పరిస్థితులు లేవని తెలుస్తోంది
- 2024 ఏప్రిల్ 23 నుంచి ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయింది.
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక నిర్వహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన

హైదరాబాద్

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బై ఎలక్షన్‌పై కేంద్ర ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. 2024 ఏప్రిల్ 23 నుంచే ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు ఇటీవల శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం అధికారులు తాజాగా లేఖ రాశారు. సాధారణంగా ఎక్కడైనా నియోజకవర్గం ఖాళీ అయితే 6 నెలల్లోగా బై ఎలక్షన్ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఈ నియోజకవర్గ విషయంలో తలెత్తిన పరిణామాలతో ఇది సాంకేతికంగా రెండున్నర సంవత్సరాలుగా ఖాళీగా ఉంది. ఈ పరిస్థితుల్లో వెంటనే ఉప ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. వాటితో పాటే ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక జరపాలా? లేక ముందే నిర్వహించాలా? అనే అంశంపై అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. వివరాలు 2లో..

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?
- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ



# హైదరాబాద్‌లో పాకిస్థాన్ కాస్మోటిక్స్

# రూ.7 లక్షల విలువైన ఉత్పత్తులు స్వాధీనం




హైదరాబాద్‌లో పాకిస్థాన్ దేశానికి చెందిన కాస్మోటిక్స్ ఉత్పత్తుల క్రయ విక్రయాలు కలకలం రేపాయి. హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో సుమారు రూ.7 లక్షల విలువైన పాకిస్థాన్ కాస్మోటిక్స్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి, హబీబ్‌నగర్ ప్రాంతాల్లోని బ్యూటీ లేడీస్ ఎంపోరియం, బ్యూటీ క్వీన్ షాప్, ఎస్.జె. మెడికల్ షాప్‌లలో ఈ తనిఖీలు చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో గోరీ, చాందినీ, ఫైజ్, నావియా, గోల్డెన్ పెర్ల్, నూర్ గోల్డ్, అర్జూ, ఫేస్‌ఫ్రెష్, ఫక్రా గోల్డ్ తదితర బ్రాండ్లకు చెందిన స్కిన్-వైటెనింగ్ క్రీమ్స్, సబ్బులు ఉన్నాయి. వీటిని భారత్‌లోకి దిగుమతి చేసుకునేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్, అనుమతులు లేవని జణూజూ అధికారులు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జోనల్ కార్యాలయానికి చెందిన డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు డాక్టర్ శ్రీధర్ మిట్టపల్లి, అంజన్ గౌడ్ ఈ అనధికారిక ఉత్పత్తులను పరిశీలించారు.

**భార లోహాలు ఉండే అవకాశం**

సీడీఎస్‌సీవో, డీసీజీఐ జారీ చేసిన ఉత్తర్వులలోని అనధికారిక ఉత్పత్తుల జాబితాలో ఇక్కడ స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో పరిమితికి మించి భార లోహాలు ఉండే అవకాశం ఉందని, వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన విషపూరిత ప్రభావాలు కలిగించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రాథమిక విచారణలో ముంబైకి చెందిన ఓ డీలర్, సప్లయర్ ద్వారా పాకిస్థాన్ కాస్మోటిక్స్ హైదరాబాద్‌కు చేరుతున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వ్యాపారులు సరైన బిల్లులు, ఇన్వాయిస్‌లు లేకుండానే ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అదనంగా ఓ గోడౌన్‌లో కూడా వీటికి సంబంధించిన స్టాక్ ఉన్నట్లు గుర్తించి వాటి వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు.

**నిందితులపై పలు సెక్షన్ల ప్రకారం కేసులు**

ఈ వ్యవహారంలో మహ్మద్ ఫజల్, మహ్మద్ అయాన్, మహ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ అబిద్ అలీ, సయ్యద్ ఇస్మాయిల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంతోష్‌నగర్‌లోని మదీనా కాస్మోటిక్ దుకాణంలో కూడా ఇలాంటి ఉత్పత్తులు లభించినట్లు పోలీసులు తెలిపారు. బీఎన్?ఎస్? 123, 318(4)సెక్షన్లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్‌లోని 18-జ, 27-ఝా సెక్షన్ల ప్రకారం కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ముంబై సప్లయర్‌తో పాటు సప్లై చైన్‌లో ఉన్న ఇతర వ్యక్తులు, కాస్మోటిక్స్ దిగుమతి మార్గాలు, ఆర్థిక లావాదేవీలు, గోడౌన్‌లలోని అదనపు నిల్వలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సరైన అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఇతర దేశాల కాస్మోటిక్స్‌ను విక్రయించవద్దని పోలీసులు సూచించారు. ఇలాంటి సమాచారం ఉంటే డయల్-112కు తెలియజేయాలని తెలిపారు.

# 'మా భర్తల్ని ప్రభుత్వమే రక్షించాలి'

## రష్యా యుద్ధ భూమిలో నరకం చూస్తున్న నిజామాబాద్ వాసులు



సులువైన పని, రూ.లక్షల్లో వేతనం అంటే ఎవరు మాత్రం కాదంటారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని భార్యాపిల్లల్ని వదిలేయాల్ని వస్తుందని తెలిసినా వెళ్లేందుకు సిద్ధమయ్యారు ఆ నలుగురు. పొట్టకూటి కోసమని ఏజెంట్ల మాయమాటలు నమ్మి రష్యాకు ప్రయాణమయ్యారు. తీరా అక్కడికి వెళ్లాక యుద్ధ భూమిలో సైనికులుగా మారి నానా తిప్పలు పడుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని క్షణమొక యుగంలా బతుకీడుస్తున్నారు.

**బలవంతంగా ఆర్మీలోకి**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన భూక్యా రవీందర్, మెగావత్ ప్రకాశ్, సిర్సు అశోక్, మహమ్మద్ అఫ్జల్‌ఖాన్‌లు ప్రస్తుతం రష్యాలో అష్టకష్టాలు పడుతున్నారు. మెదక్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఇద్దరు ఏజెంట్లు గ్యాస్ కంపెనీలో ఉద్యోగాలని చెప్పి ఈ నలుగురిని రష్యాకు పంపించారు. అక్కడి కంపెనీ 2 నెలలకు రూ.2 లక్షల చొప్పున వేతనాలు ఇచ్చింది. ఆ తర్వాత వారికి పనిలేదని చెప్పింది. వీరి అవసరాన్ని ఆసరా చేసుకుని అక్కడ ఉంటున్న కృష్ణ, ఎల్లయ్య, గౌరవ్?లు రష్యా సైన్యంలో తోటపని, వంట, క్లీనింగ్? పని ఉందంటూ నమ్మించారు. కానీ వారికి రష్యా పౌరసత్వం ఇప్పించి సైన్యానికి అమ్మేశారు. ఇష్టపూర్వకంగానే చేరుతున్నట్లు బలవంతంగా వీడియో రికార్డు చేయించారు. ఇటీవల ఫోన్ ద్వారా వారి భార్యలకు తమ ఆవేదనను వెల్లడించారు.

**ఏడుస్తూ వాయిస్ రికార్డు**

'నేను ఈ యుద్ధంలో బతుకుతానో, లేదోనని భయమేస్తుంది. నాతో పాటు మరికొంత మందిని ఉక్రెయిన్? సరిహద్దుకు తరలిస్తున్నారు. ఈ మధ్యాహ్నం భోజనం పెట్టలేదు. తాగటానికి నీళ్లు కూడా లేవు. నా గొంతు ఎండిపోతుంది. ఈ అడవిలో ఎటు తీసుకెళ్తున్నారో తెలియటం లేదు. అసలు నేనేం తప్పు చేశాను. అందరినీ జాగ్రత్తగా చూసుకోండి. నా కోసం అల్లాను ప్రార్థించండి' అంటూ ఏడుస్తూ అఫ్జల్?ఖాన్? తన భార్యకు వాయిస్ రికార్డు పంపించాడు.

**ఇదే చివరి కాల్ అవుతుందేమో**

'ఈ అడవి ప్రాంతంలో మందుపాతరలు పెట్టారు. వాటిని తప్పించుకుని తిరుగుతున్నాం. మాకు కొద్ది దూరంలో డ్రోన్‌ల వర్షం కురిపిస్తున్నారు. ప్రతిరోజూ ఎంతో దూరం నడుస్తున్నాం. తినటానికి తిండి లేదు. తాగటానికి నీళ్లూ లేవు. అధికారులు ఫోన్‌లు తీసుకుంటున్నారు. ఇదే నా చివరి కాల్?అవుతుందేమో' అని భూక్యా రవీందర్ వారం కిందట భార్య అనూషతో ఫోన్‌లో మాట్లాడారు.

**యుద్ధంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా వీరే**

వీరితో పాటు సుమారు 1500 మంది రష్యా సైన్యంలో ఉన్నారని తెలిసింది. వీరికి తుపాకులు, బాంబుల వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. ఇలాంటి వారినే యుద్ధంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా పంపి వారి వెనక రష్యా సైన్యం ఉంటోంది. తెలంగాణ, పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాల వారు కూడా ఏజెంట్లుగా ఉన్నారు. ఈ ఏజెంట్లంతా అక్కడి సైనికులతో ఒప్పందం కుదుర్చుకుని అధిక మొత్తంలో డబ్బు సంపాదించుకుంటున్నారు. అయితే ఇలా సైన్యంలో చేరే వారికి నెలకు రూ.4 లక్షల జీతం ఇస్తారు. కానీ ఇందులో రూ.2 లక్షలు ఏజెంట్లే తీసుకుంటున్నారని సమాచారం. "నా దగ్గర ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మరీ ఆ డబ్బులతో నా భర్తను రష్యాకు పంపించాను. కానీ ఏజెంట్? నా భర్తను బలవంతంగా సైన్యంలో చేర్పించాడు. అక్కడ చిత్రహింసలు పెడుతున్నారని నా భర్త ఏడుస్తూ చెబుతున్నాడు. నేను దివ్యాంగురాలిని, ఇద్దరు పిల్లలతో నేను ఎలా బతకాలి? ఉన్నతాధికారులు నా భర్తను కాపాడాలి'

**కొనసాగుతున్న సంప్రదింపులు**

భారతీయులను విడుదల చేసేందుకు రష్యాతో సంప్రదింపులు జరుపుతున్నామని కేంద్రం తెలియజేసింది. కొంతమంది భారత పౌరసత్వాన్ని ఇష్టపూర్వకంగా వదిలి అక్కడి సైన్యంలో చేరుతున్నారని తెలిపింది. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా రష్యా మిలిటరిలోకి వెళ్తున్నారని పేర్కొంది. అయితే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దగ్గర నమోదు కానీ ఏజెంట్లతో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. "నాలుగు రోజుల కిందట మా ఆయన నాకు ఫోన్? చేశారు. ఇష్టం లేకున్నా ఆయన చేతికి తుపాకీ ఇచ్చారని, చుట్టూ బాంబులు పడుతున్నాయన్నారు. ప్రతిరోజూ చాలా దూరం నడుస్తున్నానన్నారు. మళ్లీ నీకు ఫోన్ చేస్తానో లేదో ఇదే చివరి కాల్ అవుతుందేమోనని అన్నారు. ఎలాగైనా రాష్ట్ర ప్రభుత్వం మా ఆయన్ను రక్షించాలి"

**ముగ్గురు కూతుళ్లతో ఎలా బతకాలి?**

'ఇక్కడి ఏజెంట్ నా భర్త దగ్గరి నుంచి రూ.2.40 లక్షలు తీసుకుని రష్యాకు పంపించాడు. మా ఆయన ఎక్కడ ఉన్నాడో తెలియదు. నెల రోజుల నుంచి నాకు ఫోన్? చేయటం లేదు. మాకు ముగ్గురు కుమార్తెలు. వారిని ఎలా పోషించాలో అర్థం కావడం లేదు. మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి' అని మెగావత్? ప్రకాశ్? భార్య సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

# స్కూళ్ల ప్రాంగణాల్లో జంక్ ఫుడ్స్.. ఊబకాయానికి హైవే రూట్



హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిసరాల్లో అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల రూపంలో ఒక ఆరోగ్య ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ప్రాంగణాలు, వాటికి 50 మీటర్ల పరిధిలో కొవ్వు, చక్కెర, ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాల అమ్మకం, ప్రకటనలకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయడం లేదు.

**ముగ్గురిలో ఒకరు అధిక బరువుతో ఉన్నారు**

ప్యాకేజ్ చేసిన, అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం పెరగడం, శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల, పాఠశాలకు వెళ్లే ప్రతి ముగ్గురు పిల్లలలో ఒకరు తమ వయస్సు, ఎత్తుకు తగిన దానికంటే ఎక్కువ బరువుతో ఉన్నారని, వారిలో కొందరు ఊబకాయంతో బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. హైదరాబాద్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ గతంలో నిర్వహించిన ఒక సర్వేలో, 30 శాతం పిల్లల లంచ్‌బాక్స్‌లలో అధికంగా జంక్ ఫుడ్ ఉన్నట్లు వెల్లడైంది.

**వ్యాధుల బారిన చిన్నారులు**

చాలా మంది పిల్లలు చిన్న వయస్సులోనే అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, కాలేయ సమస్యలు, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్యాక్ చేసిన, అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం, అధిక స్క్రీన్ సమయం మొబైల్ ఫోన్లు, టెలివిజన్లు, కంప్యూటర్లు, ఆరుబయట ఆటలు లేకపోవడం వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. ఇది పిల్లల సహజ ఆకలి నియంత్రణకు భంగం కలిగిస్తుందని, దీనివల్ల వారు అధిక కేలరీలు తీసుకుంటారని వైద్యులు చెబుతున్నారు. పిల్లలకు ప్యాకేజ్డ్, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు విచ్చలవిడిగా అందుబాటులో ఉండటం అత్యంత ప్రమాదకరం. పొంచి ఉన్న ఈ ముప్పును అరికట్టకపోతే, అది పిల్లలలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పాఠశాలల చుట్టూ 50 మీటర్ల పరిధిలో అటువంటి వస్తువుల అమ్మకాలను నిషేధించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి. పిల్లలు ప్రతిరోజూ కనీసం ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేసేలా పాఠశాలలు చర్యలు తీసుకోవాలి

**స్కూళ్ల చుట్టూ ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల దుకాణాలు**

పాఠశాలల పరిసరాల్లో చక్కెర, ఉప్పు, కొవ్వు అధికంగా ఉండే ఆహార పదార్థాలు సులభంగా లభించడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. నగరంలోని దాదాపు 80-90 శాతం పాఠశాలల్లో ఈ పరిస్థితి నెలకొని ఉంది. విద్యార్థులు ఇంటి నుంచి డబ్బు తెచ్చుకుని, భోజన విరామ సమయంలో ఈ వస్తువులను కొనుగోలు చేయడానికి బయటకు వెళ్తున్నారు. గతంలో, ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ఆధ్వర్యంలో 'లెట్స్ ఫిక్స్ అవర్ ఫుడ్' (ఎల్ఎఫ్ఓఎఫ్) కార్యక్రమం ప్రారంభించారు. ఆహార ప్యాకెట్లపై చక్కెర, ఉప్పు, కొవ్వు స్థాయిలను స్పష్టంగా సూచించడానికి ఫ్రంట్-ఆఫ్-ప్యాక్ న్యూట్రిషన్ లేబులింగ్ (ఎఫ్ఓపీఎన్ఎల్)ను అమలు చేయాలని ఇది సిఫార్సు చేసింది. కనీస ప్రమాణాలను పాటించకపోవడమే కాకుండా, స్థానికంగా తయారు చేసిన ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు పాఠశాలల చుట్టూ ఉన్న చిన్న దుకాణాలలో అమ్ముడవుతున్నాయి.

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. హైదరా బాద్ జగ్జీవన్‌రామ్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్‌కు సంబంధించిన అంశాలను సుదర్శన్ రెడ్డి వివరించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

**65 లక్షల మంది సమాధానం ఇచ్చారు**

సర్ నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరంలేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు. మూడు లక్షల మందికి సంబంధించిన నోటీసులకు సమాధానాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. నోటీసులకు 65 లక్షల మంది సమాధానం ఇచ్చినట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఇంకా 54లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని నవంబర్ 5వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

**ఖైరతాబాబాద్‌లో 20 శాతం మాత్రమే**

బీఎల్‌వోలు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలకు చెందినవారు కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశంలేదని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మంది ఓటర్లకు నోటీసులు వచ్చామని ఇప్పటి వరకు 20శాతం మంది నుంచి మాత్రమే సమాధానాలు వచ్చాయని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది

-మొదటిపేజీ తరువాయి

అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందని దుయ్యబట్టారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇలాగే మాట్లాడి ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని కిషన్?రెడ్డి అన్నారు. "ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి మాట్లాడారు. హిందువులు, జైనులు, సిక్కులు అన్ని మతాల వారు శివుడిని కొలుస్తారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కులాలు, మతాలు, భాష పేరుతో, ఉత్తర, దక్షిణం వేరు అంటూ కాంగ్రెస్ విభేదాలు సృష్టిస్తోంది. రాహుల్ గాంధీ ఇదే తరహాలో పార్లమెంట్‌లో గతంలో వ్యాఖ్యలు చేశారు. ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా హిందువులంటే మీకెందుకు చులకన సోనియాగాంధీ కుటుంబానికి బానిస అని రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నారు"

**రాముడిని బీజేపీ చోరీ చేసిందన్న రేవంత్ రెడ్డి**

అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ ?రెడ్డి మాట్లాడుతూ, దక్షిణాది వారు ద్రవిడులని, ఉత్తరాది వారు ఆర్యన్‌లు అని, తాము శివభక్తులమైతే ఉత్తరాది వారు రామభక్తులని వ్యాఖ్యానించారు. అందుకే రాముడిని బీజేపీ చోరీ చేసిందని, ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నాయకులంతా ఎక్కడైనా జైశ్రీరామ్ అంటారే తప్ప, హరహర మహాదేవ్ అని అనరని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. శివుడు పేదల దేవుడైతే, రాముడు ధనికుల దేవుడని వ్యాఖ్యలు చేసిన రేవంత్?రెడ్డి, బీజేపీని ధనవంతుల పార్టీగా అభివర్ణించారు. దక్షిణాదిలో శివారాధన ఎక్కువగా ఉండటం వల్లే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని సీఎం అన్నారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై సస్పెన్స్

-మొదటిపేజీ తరువాయి

'సర్' అనంతరం తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల 9న ప్రకటిస్తారు. 'సర్' విచారణ గడువును మరోసారి పొడిగించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఓటర్ల తుది జాబితా ప్రకటించే వరకు ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికకు వెళ్లే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలోనే ఖైరతాబాద్ ఎన్నిక ఎప్పుడు ఉంటుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక నిర్వహించడానికి కారణమిదే**

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్, ఆ తరువాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినా ఆయనపై చర్యలు తీసుకోకుండా గతంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిటిషన్లను కొట్టివేశారని బీఆర్ఎస్ పేర్కొంది. స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్, స్పీకర్ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. ఎమ్మెల్యేగా అనర్హుడని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించి, ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ అయ్యాయి. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా కోర్టు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) నిబంధనలను గుర్తు చేస్తూ వ్యాఖ్యలు చేసింది.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు

-మొదటిపేజీ తరువాయి

వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. కరవు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో ఉన్న ఎల్‌నినో పరిస్థితులు చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరిస్తారు. కరవు మండలాల ప్రకటనతో పాటు రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించనున్నారు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారు. ఈ సీజన్లో దాదాపు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని సివిల్ సప్లయిస్ విభాగం అంచనా వేసింది. కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రివర్గం అధికారులకు సూచించింది.

**విద్యుత్ కోత లేకుండా సరఫరాకు నిర్ణయం**

ఎల్‌నినో పరిస్థితులతో రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సాధారణంగా ఒక్క రోజుకు 15000 మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్లో అది రికార్డు స్థాయిలో 19892 మెగావాట్ల పీక్ డిమాండ్?కు చేరింది. అంటే దాదాపు 20 వేల మెగావాట్లకు చేరింది. గత ఏడాది మొత్తంలో 16613 మెగావాట్ల గరిష్ట వినియోగం నమోదైంది. అందుకే విద్యుత్తు డిమాండ్?కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, తగినంత విద్యుత్తు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోత లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, డిమాండ్ మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 4000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలపై మంత్రివర్గం చర్చించింది. కేంద్ర నిబంధనల మేరకు బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది.

## వ్యవసాయ క్షేత్రంలో పాము కాటుతో మహిళ మృతి

- మృతురాలి కుటుంబానికి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మహమ్మద్ రఫీ ఆర్థిక సాయం,



**అక్టోబర్ (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో తన వ్యవసాయ నువ్వు పొలంలో మహిళ పాముకాటుతో మృతి చెందిన ఘటన, వివరాల ప్రకారం వడ్డే దేశెట్టి లక్ష్మి,మరణించిన విషయం తెలుసుకొని చేగుంట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి అంతక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి మరణించిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చేగుంట ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఫీ, ఉప సర్పంచ్ రఫీకి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు నాగరాజ్, నవీన్, నర్సింలు, నవీన్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓ ప్రకాష్, పొలంపల్లిలో ఆకస్మిక తనిఖీ,

- పలురికార్డులు పరిశీలన



**అక్టోబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల ప్రజా పరిషత్ ఎంపీఓ ప్రకాష్, చేగుంట మండల్ పొలంపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలోపంచాయతీ రికార్డులు పరిశీలించారు,వీధి దీపాల నిర్వహణ ప్రమాదకర విద్యుత్ వైర్లు,పారిశుధ్యం,సీసీ రోడ్లు, మహిళా భవనం పరిస్థితిలను స్వయంగా పరిశీలించారు. లోపాలపై పంచాయతీ కార్యదర్శి ని గ్రామంలో ఉన్న పరిస్థితులను, ముఖ్యంగా మిషన్ భగీరథ నీళ్లు ప్రతి ఇంటికి వస్తున్నాయ లేదా అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు ఎస్సీ కాలనీలోని కొరత ఉందని వారికి సూచించారు, పంచాయతీ సెక్రెటరీ, ఎంపీవో ఎస్సీ కాలనీలో తిరిగి మిషన్ భగీరథ నీళ్ల గురించి ప్రజల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు,వారు గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీళ్లతో మేము ఇబ్బందులు పడుతున్నామని వాళ్ళు ఆవేదన వ్యక్తపరిచారు, స్పందించిన ఎంపీఓ, గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ నీళ్లు మరియు కరెంటు పరిశుద్ధతపై అతిత్వరలో పరిష్కరిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, కార్యదర్శి వెంకటేష్, ఆర్ బ్ల్యూ ఎస్ దివ్యశ్రీ, గ్రామ పెద్దలు కొండి స్వామి, పంచాయతీ సిబ్బంది సత్తయ్య, ఎల్లం పాల్గొన్నారు,

## ఏఎస్సైలుగా గని, రఘురామ్‌రెడ్డి పదోన్నతిపై డీఎస్పీ సతీష్ శుభాకాంక్షలు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ పాల్వంచ అక్టోబర్ 01 2026**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ మున్సిపాలిటీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గని, రఘురామ్‌రెడ్డి ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన గని, రఘురామ్‌రెడ్డి విధుల పట్ల అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి ఏఎస్సైలుగా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం, బాధితుల సమస్యలను సానుభూతితో విని చట్టపరంగా పరిష్కరించేందుకు కృషి చేయడం ముఖ్యమన్నారు.పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో ఎల్లప్పుడూ నీతి, నిజాయితీ, నిబద్ధతను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

పదోన్నతి పొందిన గని, రఘురామ్‌రెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి అభినందనలు తెలిపిన డీఎస్పీ సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా పోలీస్ శాఖకు, ప్రజలకు మరింత అంకితభావంతో సేవలందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని పదోన్నతి పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నకిలీ కంపెనీ సోయా విత్తనాలు నష్టపోయిన రైతులకు చెల్లించాలి 50వేల నష్టపరిహారం చెల్లించాలి



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్**
సొయా పంటపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో విగర్ మాళవిక కంపెనీ యొక్క విత్తనంతో సొయా సాగు చేసి నష్టపోయిన రైతులకు మద్దతుగా ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్పీ లను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ..

నష్టపోయిన ప్రతీ రైతుకు కంపెనీ నుంచి ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకొని కంపెనీపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కంపెనీ నుంచి ఎలాంటి నష్టపరిహారం అందనియెడల కలక్టరేట్ ముందు భారీ ఎత్తున ధర్నా కు దిగుతామని హెచ్చరించారు.

## ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలకు హాజరయిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- నా చదువు మొత్తం ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే జరిగింది
- రూ. 2 కోట్లతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నాం - త్వరలోనే పనులు ప్రారంభిస్తాం
- ఉపాధ్యాయులే దేవుళ్ళు
- ఏ కష్టం వచ్చినా మీ అన్న అనిల్ జాదవ్ ఉన్నారన్న విషయం మర్చిపోవద్దు

**సికె.న్యూస్. ఇచ్చోడ:**ఇచ్చొడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు వీక్షించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. డిగ్రీ విద్యార్థుల మెరుగైన సౌకర్యం కొరకు రూ. 2 కోట్లతో నూతన భవనాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. మరికొన్ని రోజుల్లోనే భవన పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులను సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఏ కష్టం వచ్చినా మీ అన్న అనిల్ జాదవ్ ఎల్లప్పుడూ మీతో ఉంటారన్న విషయం మర్చిపోవద్దన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి, యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. రూ. 5 కోట్లతో ఇచ్చొడ హై స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం. ప్రస్తుతం ఎలాంటి వసతులు లేని ఈ డిగ్రీ కళాశాల మరికొన్ని రోజుల్లో అద్భుతంగా నిర్మించబోతున్నామన్నారు. పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు వ్యవసాయ పనులకు వెళ్ళేవాన్ని, కష్టపడి చదివి పిటీ ఉపాధ్యాయుడిగా సేవాలందించా కాబట్టి విద్యార్థులు చదువుపైనే శ్రద్ధ పెట్టాలని, చేడు వ్యసనాలకు అలవాటు కావొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ అనంతరం ఆరోగ్యం పై దృష్టి సారించాలి.

- సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ పొందిన అధికారులకు ఘన సత్కారం
- పదవి విరమణ పొందిన ఎస్ఐ గండ్రత్ గంగాధర్, ఎన్ కేశవ స్వామి.
- 41 సంవత్సరంల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి పదవీ విరమణ
- కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించి, బహుమతి ప్రధానం చేసి సన్మానం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**దాదాపు 41 సంవత్సరంల పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవి విరమణ పొందిన ఇరువురు అధికారులకు, గురువారం పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఘనంగా సత్కరించి సన్మానించారు. బుధవారం పదవి విరమణ పొందిన అధికారులను ఈరోజు వారి అభ్యర్థన మేరకు పోలీసు ముఖ్య కార్యాలయానికి జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా పదవీ విరమణ పొందిన అధికారులు ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్ఐ గండ్రత్ గంగాధర్ మరియు టూ టౌన్ ఏఎస్ఐ ఎన్ కేశవ స్వామి వారి ధర్మపత్నితో సహా కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి, బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. దాదాపు 41 సంవత్సరంల పాటు సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు చేసిన సేవలను కొనియాడుతూ వారిని అభినందించారు. పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

పదవి విరమణ పొందిన అధికారులు.

**గండ్రత్ గంగాధర్, ఎస్సై ఆదిలాబాద్ వన్ టౌన్ .**

1985 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్, 2018 లో ఏఎస్ఐ, 2026 సంవత్సరంలో ఎస్సైగా పదోన్నతి పొంది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వర్తించి, 2026 సంవత్సరం నుండి ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా కొనసాగుతున్నారు. సర్వీసులో ఎక్కువ శాతం నేరస్తులను కనుగొనే ఐడి పార్టీ విభాగం నందు విధులను నిర్వర్తించడం జరిగింది. దాదాపు 41 సంవత్సరంల పాటు పోలీసు వ్యవస్థలో సేవలందించి పదవి విరమణ పొందినందుకుగాను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అభినందించారు.

**ఎన్ కేశవ స్వామి, ఎఎస్ఐ, ఆదిలాబాద్ టు టౌన్.**

1989 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి, అంచలంచలుగా 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా 2019 సంవత్సరంలో ఏఎస్ఐగా పదోన్నతి పొంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తించి ఈరోజు పదవి విరమణ పొందడం జరిగింది. సర్వీసులో ఎక్కువ కాలం కళాబృందం లో సేవలందించి ప్రజలను పోలీసు వ్యవస్థకు మధ్య వారిదిగా ఉంటూ, సమాజంలో జరుగుతున్న నేరాలపై మరియు మూఢనమ్మకాలపై, సైబర్ క్రైమ్, షీ టీం, లాంటి పోలీసు సేవలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ చైతన్యపరచడం జరిగింది.

ఈ సందర్భంగా ఈరోజు కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక ఐపీఎస్, సిసి కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేశ్వర్లు, జోగు శ్రీకాంత్, సిబ్బంది జైస్వాల్ కవిత, సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 14వ వార్డులో చెత్తబుట్టల పంపిణీ,



**తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి,**
**వార్డు మెంబర్ సుఖేందర్**

**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట** :జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు చేగుంట పట్టణ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రతను పెంపొందించేందుకు చేగుంట పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో బుధవారం ఇంటింటికీ చెత్తబుట్టల పంపిణీ చేపట్టారు. వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్ స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్త కోసం రెండు వేర్వేరు బుట్టలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ ట్రాక్టర్లకే ఇవ్వాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా చూసుకోవాలని, రోగాలు ప్రబలకుండా ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నవంబర్ 15న జరిగే జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ :**మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక సిపిఎం ఆఫీస్ నందు నిర్వహించడం జరిగినది.. నవంబర్ 15న జరిగే జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని. ఆ సభలకి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని. అన్ని సంఘాలు కూడా సహాయ సహకారాలు అందించాలని. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు సీఐటీయూ. డబ్బింగ్ కార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌత రెడ్డి లయన్ జూన్ చైర్మన్ బియ్యం నాయుడు జిల్లా సహాయ కార్యదర్శి మంద రాజు పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు ఎస్కే పాషా బాయ్ కార్యదర్శి అంగరాజు రాంబాబు కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి. జిలకర యాదగిరి క్రాంతి మంద సామేలు. ఎల్లమ్మ శాంతమ్మ కనకమ్మ. జిల్లా కమిటీ సభ్యురాలు శ్రీదేవి. భవాని తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారిని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు



**సికె.న్యూస్. అదిలాబాద్** తలమడుగు మండలంలోని రుయ్యాడిలో విగర్ మాళవిక సొయా విత్తనం సాగు చేసి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా సదరు కంపెనీపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు రైతులతో కలిసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

## కలెక్టర్ లో మాక్ పార్ల మెంట్



**(సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ కలెక్టరేట్లో మాక్ పార్లమెంటు నిర్వహించిన టీచర్ల బృందానికి ధన్యవాదాలు నిర్వహించిన పార్లమెంటు సభ్యులు మరియు పార్లమెంటు మినిస్టర్లు వాళ్ల చర్చలు అందర్నీ మెప్పించ సాగారు ఈ రోజుల్లో రియల్ పార్లమెంట్ సభ్యులు కూడా ఇంత మంచిగా ఇంత లాయల్ గా వ్యవహరించడం లేదు ఈ చిన్నారుల మా పార్లమెంటు చాలా బాగా నిర్వహించారు అప్పట్లోప్రైవేట్ స్కూల్స్ పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ లో మాట్లాడడం స్పీచ్ లు ఇస్తారని వినే వాళ్ళం కానీ మన గవర్నమెంట్ స్కూల్లో టీచర్లు కూడా ప్రైవేటు టీచర్లకు ప్రైవేటు స్టూడెంట్లకు దీటుగా మన గవర్నమెంట్ స్కూల్లో పిల్లల్ని అదే రీతిలో తీర్చిదిద్దాలని సంకల్పంతో ప్రైవేటు పిల్లలకంటే మా గవర్నమెంట్ స్కూల్లో చదివే పిల్లలు వాళ్ళ కంటే ఏం తక్కువ కాదని ఈ మాక్ పార్లమెంట్ ద్వారా మన మెదక్ కలెక్టరేట్లో నిరూపించడం జరిగింది. అందులో పార్లమెంట్ సభ్యులందరూ చాలా చక్కగా వాళ్లకు ఇచ్చిన పదవులను చాలా చక్కగా సమర్థవంతంగా ఎదుర్కొని ఆ మాక్ పార్లమెంటును విజయవంతం చేయడం జరిగింది అందులో నాకు నచ్చిన పార్లమెంటు ఇరిగేషన్ మినిస్టర్ గారు ఒక స్పీకర్ పట్ల చూపించిన ఆ గౌరవాన్ని చూసి నాకు ఎంతో ఆనందం వేసింది నా వంతుగా ఆ మాక్ పార్లమెంట్ మినిస్టర్ సభ్యురాలు కి నా చిన్ని మెమొంటోని ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నేను గవర్నమెంట్ స్కూల్ కి పంపించే తల్లిదండ్రులకు తెలియజేసేది ఏందంటే సార్ వాళ్ళు పిల్లలని తిడుతున్నారని కొడుతున్నారని వాళ్ళ మీదికి గొడవలకు పోకుండా ఉండాలని పిల్లల తల్లిదండ్రులకు నా చిన్న మనవి... సార్ వాళ్ళకైనా టీచర్ వాళ్లకైనా మన పిల్లల్ని తిట్టాలని కొట్టాలనో ఉండదు మన పిల్లలు ఏదో తప్పు చేసి ఉండి చెప్పింది వినకుంటేనే మందలిస్తారు దయచేసి పిల్లల తల్లిదండ్రులు అందరు గమనించి సార్ వాళ్ళైనా టీచర్ వాళ్ళైనా వాళ్ళ పిల్లలతో కంటే మన పిల్లలతోనే ఎక్కువ ఉంటారు దయచేసి ఇది గమనించగలరని పిల్లల తల్లిదండ్రులకి మనవి,

# కులాంతర వివాహం జంటలకు ప్రోత్సాహక బహుమతులను అందజేసిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**అర్హులైన జంటలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రోత్సాహక మొత్తానికి సంబంధించిన గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మందికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....

జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం కింద గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మంది,అలంపూర్ నియోజకవర్గానికి చెందిన 5 మంది --- మొత్తం 13 కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహక బహుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఒక్కో జంటకు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం 13 మందికి రూ.32.50 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. మంజూరైన ప్రోత్సాహక మొత్తాన్ని ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా సంబంధిత జంటల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బాండ్లుగా అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. కులాంతర వివాహాల ద్వారా కుల,సామాజిక భేదాలను అధిగమించి సమానత్వ భావన పెంపొందుతుందని తెలిపారు.

గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ....

కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా సామాజిక సామరస్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన కులాంతర వివాహ జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు వారి భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా ఉంటాయని,అర్హత కలిగిన ప్రతి జంట ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ఎస్సీ సంక్షేమ శాఖ శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా,సీకే న్యూస్,మహబూబాబాద్, అక్టోబర్ 01 : దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ స్పష్టం చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ శాఖ అధికారిణి శిరీష అధ్యక్షతన మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాపాలనలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో చదువుకున్న వారికి మాత్రమే వాహనాలు అందించేవారని, కానీ తమ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు.

దివ్యాంగులు తమ పరిమితులను దాటుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, ఎక్కడా నిరుత్సాహపడకుండా ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. అర్హులైన దివ్యాంగులకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి శిరీష, జిల్లా రెవెన్యూ అధికారి, పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎన్ పరిశ్రమలో గ్యాస్ లీక్: రోడ్డుపై ప్రయాణికుల ఉక్కిరిబిక్కిరి.. యాజమాన్యం నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన,




అక్టోబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :చిన్న శంకరంపేట మండల పరిధిలోని గల చందంపేట శివారులో ఉన్న ప్రముఖ ఔషధ కంపెనీ ఎంఎస్ఎన్ (ల్యాబరెటోరీస్) పరిశ్రమలో గురువారం ఉదయం భారీ పెనుప్రమాదం తప్పింది. పరిశ్రమ నుంచి ప్రమాదకరమైన వాయువు (గ్యాస్) లీకై పక్కనే ఉన్న ప్రధాన రహదారిపైకి దట్టంగా వ్యాపించడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు, భయాందోళనకు గురి అయ్యరు ఊపిరాడక, కళ్ల మంటలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషవాయువుల తీవ్రతకు జనాలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు ప్రజలు పరుగులు తీయాల్సి వచ్చింది. ?కంపెనీ యాజమాన్య వైఫల్యం, భద్రతాతో ప్రమాణాల లోపం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఈ లీకేజీ కారణంగా ప్రాణనష్టం జరిగి ఉంటే అమాయక ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఏంఎస్ఎన్ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై వల్లే జరిగింది,కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు సమగ్ర విచారణ జరిపి తక్షణమే కఠిన అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవాలి: మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్

**సమావేశంలో తన నిజ జీవిత సంఘటనలను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్న ఎమ్మెల్యే**



మహబూబాబాద్ జిల్లా, సీకే న్యూస్, మహబూబాబాద్, అక్టోబర్ 01 : తల్లిదండ్రులను, వయోవృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక కర్తవ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు. గురువారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ, మహిళా, శిశు , వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మురళీ నాయక్‌తో పాటు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ.. నిరంతరం బిజీ షెడ్యూల్ కారణంగా కుటుంబంతో, పిల్లలతో ఆత్మీయంగా సమయం గడపలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన నిజ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తుచేసుకొని సభలోనే తీవ్ర భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు. సమాజంలో ఇతరులకు అలాంటి పరిస్థితులు రాకూడదని, ప్రతి ఒక్కరూ పిల్లలకు చిన్నతనం నుంచే మానవత్వ విలువలు నేర్పించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

?రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి సంపూర్ణంగా కట్టుబడి ఉందని, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వృద్ధుల కోసం ఒక నందనవనం లాంటి ఆహ్లాదకరమైన స్థలాన్ని కేటాయించి, అందులో ఒక భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, గౌరవప్రదమైన జీవనం మరియు సమాజంలో వారి భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చించారు. వయోవృద్ధులు కుటుంబానికి, సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరియు సమాజం ఉమ్మడిగా కృషి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్లతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూధన రాజు, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి, సంక్షేమ శాఖ సిబ్బంది రాజు, హరీష్, బిక్షపతి, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తయ్య, జనరల్ సెక్రటరీ రామారావు, నాయకులు రామిరెడ్డి, ఉపేందర్, రవీందర్ గుప్తా మరియు భారీ సంఖ్యలో వయోవృద్ధులు పాల్గొన్నారు.

# తొలిముద్ద'తో అంగన్‌వాడీ చిన్నారులకు సంపూర్ణ పౌష్టికాహారం - మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్

**జిల్లా కలెక్టరేట్‌లో ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే డా. మురళీ నాయక్, కలెక్టర్ స్నేహ శబరిష్**



మహబూబాబాద్ జిల్లా,సీకే న్యూస్,మహబూబాబాద్, అక్టోబర్ 01 : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం అత్యంత కీలకమని, అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తొలిముద్ద' కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'తొలిముద్ద' అల్పాహార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌తో కలిసి ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ.. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారుల శారీరక, మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఉదయం అందించే మొదటి ఆహారానికి 'తొలిముద్ద'గా నామకరణం చేశామని వెల్లడించారు. వెనుకబడిన జిల్లాల్లోని పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ రోజు నుండి నియోజకవర్గంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు రోజువారీ గుడ్డుతో పాటు ఒక రోజు ఉప్మా, మరొక రోజు కిచిడీ రూపంలో రుచికరమైన, బలవర్ధకమైన అల్పాహారం అందిస్తారని తెలిపారు. ఇప్పటికే ప్రతిరోజూ 100 మి.లీ. పాలు అందిస్తున్నామని, ఇకపై పాలు, గుడ్లు, అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం ద్వారా సంపూర్ణ పోషకాహారం అందుతుందని వివరించారు. తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలకు బాలామృతం, బాలామృతం ప్లస్ అందిస్తున్నట్లు చెప్పారు.చిన్నారులకు కేవలం ఆహారమే కాకుండా ఆటపాటలు, పూర్వ ప్రాథమిక విద్య కూడా అవసరమని, అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే ముందే అంగన్‌వాడీలలో బలమైన పునాది పడాలని, టీచర్లు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను కేంద్రాలకు పంపేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడన్నల భూదానం.. ప్రజల ఆరోగ్యానికి వరం

**పీహెచ్‌సీ నిర్మాణానికి ఎకరం విలువైన భూమి దానం.. ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సి కె న్యూస్ ప్రతినిధి,ఇల్లెందు అక్టోబర్ 1 : గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రత కోసం చల్లసముద్రం గౌడ సంఘం పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం. తమ సంఘానికి చెందిన సుమారు ఎకరం విలువైన భూమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) నిర్మాణం కోసం స్వచ్ఛందంగా దానం చేసి గౌడ సంఘం పెద్దలు సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలిచారు.ఇల్లెందు శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య ప్రత్యేక చొరవతో చల్లసముద్రం పంచాయతీకి నూతన పీహెచ్‌సీ మంజూరైంది. అయితే ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో పనులు ప్రారంభించడంలో జాప్యం ఏర్పడింది. ఈ పరిస్థితిని గుర్తించిన చల్లసముద్రం గౌడ సంఘం పెద్దలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తమ భూమిని ఆసుపత్రి నిర్మాణానికి దానం చేయాలని నిర్ణయించారు.

**20 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు**

పీహెచ్‌సీ అందుబాటులోకి వస్తే చల్లసముద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 20 గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది. సాధారణ అనారోగ్యాలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రాథమిక చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుంది.అత్యవసర సమయాల్లో సమీపంలోనే వైద్య సదుపాయం అందుబాటులో ఉండటం వల్ల సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు గ్రామీణ ప్రజలకు వైద్య భద్రత మరింత పెరగనుంది.

**భూమి దానం.. గౌడ సంఘం సేవాభావానికి నిదర్శనం**

ఆసుపత్రి కోసం విలువైన భూమిని స్వచ్ఛందంగా దానం చేయడం ద్వారా చల్లసముద్రం గౌడ సంఘం పెద్దలు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. తమ సంఘం భూమి ద్వారా భవిష్యత్ తరాలకు వైద్య సదుపాయం అందుబాటులోకి రావాలనే ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది.ప్రజల ఆరోగ్యం కోసం భూమిని దానం చేసిన గౌడ సంఘం పెద్దల సేవ చిరస్మరణీయమని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు.

# తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించాలి




సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి దీపా కాసరగడ్డ పెద్దమందడి: తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించి వయోవృద్ధాప్యంలో వారిని ఆదరించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీపా కాసరగడ్డ అన్నారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా వైద్యశాఖ సహకారంతో వయోవృద్ధుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం చట్టవ్యతిరేకమని తెలిపారు. తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోని సందర్భంలో, వారు పిల్లలకు బహుమతిగా ఇచ్చిన ఆస్తులను తిరిగి పొందే హక్కు చట్టంలో ఉందని వివరించారు.

నిరాశ్రయులైన వయోవృద్ధులు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని సూచించారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ ల్యాడ్స్ కృష్ణయ్య, అసిస్టెంట్ ల్యాడ్స్ శ్రీదేవి, ఎస్ఐ జలంధర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మారుతీ నందన్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, మధుసూదన్, సర్పంచ్ పెంటయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్, పారా లీగల్ వాలంటీర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో వారి సేవలు విస్తరించాలి,

- చావలి లక్ష్మీ సుబ్రహ్మణ్యం ట్రస్ట్ సేవలు అభినందనీయం,
- జిల్లా విద్యాశాఖ ఏఎంఓ సుదర్శనమూర్తి,



అక్టోబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట, చేగుంట మండలంలోని పీఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలోని 48 విద్యార్థులకు 52 వేల రూపాయలను చావలి లక్ష్మీ సుబ్రహ్మణ్యం ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా విద్యాశాఖ ఏఎంఓ (అకాడమీక్ మానిటరింగ్ ఆఫీసర్)సుదర్శనమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చావాలి లక్ష్మి సుబ్రహ్మణ్యం ట్రస్ట్ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో వారి సేవలు పేద విద్యార్థులకు విస్తరించాలని, ట్రస్ట్ సభ్యులతో మాట్లాడి పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను ఇప్పించిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్.ని వారు అభినందించార. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, మండల విద్యాధికారి నీరజ,చల్లా లక్ష్మణ్, ఉపాధ్యాయులు వరాల నర్సిములు,సలీం,యాదగిరి, గిరిధర్,సిద్ధిరాములు,శంకర్, వీణ,రాములు,స్వప్న, బంగారయ్య,సౌజన్య, సంతోషి మాతా తదితరులు పాల్గొన్నారు,

## చింతకాని ఎస్ఐ నరేశ్ కి పాతర్లపాడు అఖిల పక్ష నాయకుల సత్కారం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసు శాఖను సీపీఎం,సిపిఐ,తెరాస,బీఎస్పీ నాయకులు అభినందించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేల వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించిన చింతకాని ఎస్ఐ జి.నరేశ్ గారిని పాతర్లపాడు లొ వివిధ పార్టీల నాయకులు, పెద్దలు,గ్రామ అధ్యక్షులు, శాలువాతో ఘనంగా సత్కరించారు. డీజేల మోతకు బ్రేక్ వేయడం వల్ల వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## నాగులవంచప్రాజూ లో ఘనంగా జనరల్ బాడీ సమావేశం






**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) జనరల్ బాడీ సమావేశం బుధవారం సంఘ కార్యాలయంలో అధ్యక్షులు లిశ్రీ నల్లమోతు శేషగిరిరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.
ఈ సమావేశానికి మత్కేపల్లి ాావీజ చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సహకార సంఘానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు, రైతులతో చర్చించారు. నాగులవంచ సహకార సంఘం పరిధిలో రైతు సోదరులను సమన్వయం చేసుకుంటూ 3 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేయడంలో పాలకవర్గం కృషిని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అభినందించారు. రైతులకు సహకార సంఘం ద్వారా అందుతున్న సేవలను మరింత విస్తరించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జజుూ యాళ్లమూడి శ్రీనివసరావు,సంఘ పాలకవర్గ సభ్యులు ఆళ్ల శ్రీనివాసరావు, యల్లంపల్లి నాగేశ్వరరావు, సామినేని అప్పారావు, మద్దినేని పరిమళ, బోర్రా లక్ష్మీనారాయణ, నారపోగు వెంకటేశ్వర్లు, పర్సగాని లక్ష్మణ్, నాగులవంచ ఉపసర్పంచ్ అంబటి శరత్‌కుమార్, నాయకులు అలస్యం బసవయ్య, అలస్యం శ్రీనివాసరావు, నన్నక అప్పారావు, అంబాల వెంకన్న, సహకార సంఘ సభ్యులు ,సిబ్బంది కెన్నడీ, భార్గవ్,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డుగూడెం సబ్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి,** ఇల్లందు అక్టోబర్ ‌శ1 : ఒడ్డుగూడెం సబ్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. టి. ప్రతాప్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ కొమరారం పరిధిలోని సబ్ సెంటర్‌లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. సబ్ సెంటర్‌లోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు.సబ్ సెంటర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పేర్కొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి డీసీసీ అధ్యక్షుల సన్మానం.




**అక్టోబర్ (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** సంగారెడ్డి: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులను సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్‌కు ఎల్లప్పుడూ తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు ఐకమత్యంతో కలిసి పనిచేసి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉంటూ, పరస్పరం సహకరించుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఐక్యతతో పనిచేస్తే టీడబ్ల్యూజేఎఫ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు పుట్టి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, కోశాధికారి ఇబ్రహీం, రాష్ట్ర వర్గ పర్సన్ మాణిక్ ప్రభు, ఉపాధ్యక్షులు ఫైయాజ్, సిద్ధారాం, ఆంజనేయులు,పుండ్లిక్, దత్తు గౌడ్, సహాయ కార్యదర్శులు, ఫయాజ్, ప్రవీణ్, షాహిభాజ్, డైనియల్,నాగ్ శెట్టి,మోహన్ రాథోడ్,కాశినాథ్, అబ్దుల్లా ఉస్మాన్, పొట్టి ప్రవీణ్ కుమార్,ఈ సి సభ్యులు మజార్,ఆనంద్, ఓం ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో గరిడేపల్లి బస్టాండుకు కోటి రూపాయలు నిధులుకేటాయించాలి

**లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు సందీప్ నాయక్**



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** : గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న శిధిలావస్థలో చేరిన బస్టాండుకు హుజూర్నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో బస్టాండ్ మరమ్మత్తుల కోసం కోటి రూపాయలు నిధులు కేటాయించాలని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న బస్టాండును తాత్కాలిక మరమ్మత్తులు చేసి బస్టాండ్ ప్రారంభించడం చాలా బాధాకరమైన విషయమని స్థానిక నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన బస్టాండు నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు బస్టాండులో కనీస సౌకర్యాలు లేక ప్రయాణకులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కోటి రూపాయలు నిధులు కేటాయించి గరిడేపల్లి బస్టాండుకు నూతన పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరారు అదేవిధంగా బస్టాండ్లో మిర్యాలగూడ నుంచి వెళ్లే బస్సులు మాత్రమే బస్టాండ్ లోకి వెళ్తున్నాయని కోదాడ నుండి వెళ్లే బస్సులు కూడా బస్టాండ్ కి వెళ్లి ప్రయాణకులకు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని బస్టాండులో అనేక రకాలైన సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు

## ఓబీసీ కులగణన సాధనకై శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ



4వ తేదీన శంషాబాద్‌లో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో సభ
షాద్‌నగర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ వెల్లడి

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 01 :** రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లగూడ రోడ్డులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, గ్రామ,సర్పంచులు,మాజీ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఓబీసీ కులాల జనాభా గణన ద్వారా వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన విధానాల రూపకల్పనలో ఈ గణనకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. 8,బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు

## మరణించిన గొర్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి వేల్పుల



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.** మంగళవారం బీబీనగర్ ప్రాంతంలో రైలు ప్రమాదంలో 350 మరణించిన గొర్లకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేసి అందించాలని జిల్లా గొర్ల పెంపకం దారుల యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు, యాదవ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాదిత గొర్ల కాపరి కృష్ణయ్యను పరామర్శించి అనంతరం ప్రమాద స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన గొర్రెల వలన కాపరికి సుమారు 50 లక్షల నష్టం వాటిల్లిందని, నష్టపోయిన గొర్ల కాపరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, పూర్తి సబ్సిడీతో బాధిత గొర్ల కాపరికి 350 గొర్రెలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి గొర్ల కాపరికి ఇన్సూరెన్స్ తో పాటు గొర్లకు ఉచిత ఇన్సూరెన్స్ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గుడుంబాపై పోలీసుల ఉక్కుపాదం.. 35 లీటర్ల అక్రమ మద్యం ధ్వంసం



**మహబూబాబాద్ జిల్లా,సీకే న్యూస్ ప్రతినిధి,** గూడూరు, అక్టోబర్ 1 : గూడూరు మండలంలోని రాములు తండా, చిర్రకుంట తండా గ్రామాల్లో పోలీసులు గురువారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఉదయం సుమారు 40 మంది పోలీసు సిబ్బంది రెండు గ్రామాల్లోని దాదాపు 200 ఇళ్లను సందర్శించి తనిఖీలు చేపట్టారు.అక్రమ మద్యం తయారీ, నిల్వపై నిర్వహించిన తనిఖీల్లో 35 లీటర్ల గుడుంబా, సుమారు 700 లీటర్ల బెల్లం వాష్ గుర్తించారు. నిబంధనల ప్రకారం వాటిని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా పోలీసులు గ్రామస్తులతో నేరుగా మాట్లాడి శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అక్రమ మద్యం తయారీని అరికట్టేందుకు కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**జిల్లా సర్పంచుల ఫోరంఅధ్యక్షులు గుండు రామంజిగౌడ్**



**గరేడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ ప్రారంభించింది ఈ పంపిణీలో భాగంగా రాయిని గూడెం గ్రామంలో ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సర్పంచ్ రామాంజిగౌడ్ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది రాష్ట్రంలో అర్హులైన పేద నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల మరింత సులభంగా పారదర్శకంగా అందించాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శ్రీకారం చుట్టింది రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత ఆధునికరించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహర భద్రతను అందించడంతోపాటు ప్రభుత్వం సమక్షేమ పథకాల ప్రయోజనాల సులభంగా అందెలా ఈస్మార్ట్ కార్డులు ఉపయోగపడుతున్నాయ ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమమే భరోసా ప్రతి పేద కుటుంబానికి ఆహారభద్రత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా సంక్షేమానికి మరో అడుగుఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవదానం ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు మెంబర్స్ గుండు లక్ష్మమ్మ రాచమల్ల శ్రీకాంత్ పిడమర్తి ఈశ్వరమ్మ రేషన్ డీలర్ గుండు గురవయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభాయ యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్ గుండు వీరస్వామి గంట లింగయ్య మేకపోతు లక్ష్మీనారాయణ జిపిఓ గోపయ్య కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రతే ప్రథమ లక్ష్యం.. మిర్యాలగూడలో

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం




**నల్గొండ జిల్లా సీకే న్యూస్ :**గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హి సేవా 2026"విశేష కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" (ఒక రోజు, ఒక గంట, అందరం కలిసి) అనే నినాదంతో పట్టణ పరిధిలో ప్రత్యేక శ్రమదానం నిర్వహించడం జరిగింది. పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ – బాలకృష్ణ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష – నవీన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి 1టౌన్ సీఐ నాగభూషణం 2టౌన్ సీఐ సోమ నర్సయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా మిర్యాలగూడను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

"పరిశుభ్రమైన నగరం -- హరిత నగరం"దిశగా ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత.

- **ఎమ్మెల్యే ఆదేశానుసారం.**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ సమక్షంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
సుంకిశాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసినారు చెక్కుల వివరములు 1.చెరుకు ముత్తయ్య 44000/- 54000/- 2.నల్ల రంగయ్య 22000/- 3.రాగీరు ముత్యాలు 22000/- ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరాస్వామి.తుమ్మల సత్యనారాయణ రెడ్డి. మొగిలిపాక నర్సింహ.(మాజీ సర్పంచ్ ) పోలేపల్లి స్వామి. పోలేపల్లి బాలకృష్ణ.
ఇంజమూరి రమేష్.పోలేపల్లి బాలనర్సింహా.పోలేపల్లి అశోక్.
ం.ఎ చంద్ పాషా.వేముల మల్లయ్య. దేశాపాక సుదర్శన్.(గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు )కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ జిఓ నెంబర్ 641 రద్దుకు సహకరించండి.

- **షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వినతిపత్రం అందజేత.**
- **పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ**



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 01:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 641 వద్దకు సహకరించాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురువారం వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుల వినతి మేరకు గురువారం ఆయన సిద్ధాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, వంకాయల నారాయణరెడ్డి, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, సున్నాల గణేష్ తదితరులతో కలిసి వినతిపత్రం అందజేసి డంపింగ్ ఏర్పాటు వల్ల జరిగే అనర్థాలను ఆయనకు వివరించారు.

# సిద్దాపురంలో డంపింగ్ యార్డ్‌కు అధికారులు వస్తే కాళ్లు విరగ్గొట్టండి



- **జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్**
- **పోలీసులు, మీడియా తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి ఆగ్రహం**
- **మీడియా అమ్ముడు పోయిందంటూ తీవ్ర వ్యాఖ్యలు**
- **అధికారులను కాపలా కుక్కల్లా పోల్చిన ఎస్టీ కమిషన్ సభ్యుడు**
- **మీడియాను నమ్మొద్దు.. సోషల్ మీడియాను నమ్ముకోండంటూ సలహా**
- **రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇదేం భాష.. ఇవేం బెదిరింపులు..?**

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సికే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 01 :**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వబోమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ జాటోత్ హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్దాపూర్ ప్రాంతంలో స్థానికులు, గిరిజనులతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలతో పాటు అధికార యంత్రాంగం, మీడియా వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**గొట్టాల మీడియా అమ్ముడుపోయింది.. సోషల్ మీడియానే ఆయుధం**

ప్రజల సమస్యలను ప్రధాన మీడియా చూపించడం లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. "ప్రభుత్వాలు ఇచ్చే పైసలకు మీడియా దాసోహమైంది. అధికార పార్టీల పరువు పోతుందని ఇక్కడి ప్రజా ఆందోళనలను కవర్ చేయకుండా మైకులు, గొట్టాలు పట్టుకునే మీడియా మేనేజ్ అయిపోయింది" అని ఏకంగా మండిపడ్డారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని, ఇలాంటి ప్రధాన స్రవంతి మీడియా కంటే ప్రతి ఒక్కరి చేతుల్లో ఉన్న సోషల్ మీడియానే ఎంతో బలమైనదని, దమ్మున్న మీడియా అని పేర్కొన్నారు

**పేదల కడుపు కొట్టే కుట్రలు సాగనివ్వం**

గతంలో జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టి 50 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం చేశారని, ఇప్పుడు సిద్దాపురంలో కూడా అలాంటి పరిస్థితి తెచ్చి వేలాది ఎకరాల విలువైన భూములను దక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. హైడ్రా, 22ఏ నిబంధనలు, టీడీఆర్ (టిడిఆర్) పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులను, సామాన్యులను ఓ ఖమ్మం దొంగ పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై జీవో రద్దయ్యే వరకు పోరాడాలని, బాధితులు ఎవరైనా ఆన్‌లైన్‌లో కమిషన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యేకు మనస్సాక్షి అనేది ఉండాలని, మాజీ ఎమ్మెల్యే ని సైతం ఉద్దేశించి ఆయన అధికార ప్రతిపక్ష పార్టీలను బాధ్యులను చేసే ప్రయత్నం చేశారు.

**రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇదేం భాష.ఇవేం బెదిరింపులు?**

పోలీసులు, మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాజ్యాంగ బద్ధమైన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడి హోదాలో ఉండి, ప్రజా సమస్యలపై మాట్లాడే వేదికను తోటి రాజ్యాంగ వ్యవస్థలు, అధికారులు, మీడియాపై విద్వేషం చిమ్మేందుకు వాడుకోవడంపై సర్వత్రా విస్మయం, ఆగ్రహం వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపురంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యతిరేక సభలో పాల్గొన్న సదరు సభ్యుడు, హద్దులు దాటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి.

**కాళ్లు విరగ్గొట్టండి' అనడం శాంతిభద్రతలకు విఘాతం కాదా?**

బాధ్యతాయుతమైన న్యాయాధికారాలు కలిగిన హోదాలో ఉండి, శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులను, విధుల్లో ఉండే రెవెన్యూ అధికారులను బహిరంగంగా బెదిరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. "డంపింగ్ యార్డ్ పనులకు పోలీసులు, అధికారులు ఎవరైనా వస్తే కాళ్లు విరగ్గొట్టండి, తర్వాత నేను చూసుకుంటా" అంటూ ప్రజలను చట్టాన్ని చేతుల్లోకి తీసుకోమని రెచ్చగొట్టడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి అని అధికారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులను 'కాపలా కుక్కలు' అంటూ సంబోధించడం, శాంతియుతంగా విధులు నిర్వర్తించే యంత్రాంగంపై భౌతిక దాడులను ప్రోత్సహించేలా మాట్లాడటం ఒక కమిషన్ సభ్యుడికి శోభనిస్తుందా అని నిలదీస్తున్నారు.

**వ్యవస్థలను అవమానించడమేనా ప్రజాసేవ?**

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాజ్యాంగం కల్పించిన ఎన్నో న్యాయపరమైన మార్గాలు, విచారణాధికారాలు కమిషన్‌కు ఉన్నాయి. వాటిని ఉపయోగించి బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి.. బహిరంగ సభల్లో అధికారులను బదిలీల పేరిట భయభ్రాంతులకు గురిచేయడం, మీడియాను దూషించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని విద్యావంతులు, ప్రజాసంఘాల నేతలు పేర్కొంటున్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా మాట్లాడిన సదరు సభ్యుడు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఆర్డీఓ సరిత, కొత్తూరు ఎంఆర్వో, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్, సితాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట నాయకులు ఎమ్మె సత్యనారాయణ , రాంబల్ నాయక్, మిట్యా నాయక్, పినపాక ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శేఖర్ రెడ్డి, ప్రభాకర్, సిద్దాపూర్ సర్పంచు బస్సు నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, రంజిత, రాజేంద్ర రెడ్డి, బత్య నాయక్, నగేష్ నాయక్ తదితర పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నార

# వయోవృద్ధుల సేవలకు గౌరవం.. వృద్ధులకు సన్మానం.



**మల్దకల్ అక్టోబర్ 1:** జోగులంబ గద్వాల మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామంలో వృద్ధులను సన్మానించారు. గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వయోవృద్ధులను శాలువాలతో సత్కరించి వారి సేవలను, అనుభవాలను గౌరవించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ వయోవృద్ధులు గ్రామ సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవం నేటి తరానికి ఎంతో విలువైనదని అన్నారు.వృద్ధుల సంక్షేమం,గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి చేరేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.
గ్రామపంచాయతీ సెక్రటరీ బోయ నరేష్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, ఆప్యాయతతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారికి ప్రభుత్వ సేవలు అందేలా గ్రామపంచాయతీ స్థాయిలో సహకరిస్తామని పేర్కొన్నారు.
వయోవృద్ధులను సన్మానించడం ద్వారా వారికి గౌరవం కల్పించడంతో పాటు, సమాజంలో పెద్దల పట్ల బాధ్యతను గుర్తు చేసిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# వీబీజీ-రామ్ గ్రామ వికాస్ మ్యాప్‌కు శ్రీకారం.

**మల్దకల్ అక్టోబర్ 1:**నేతివానిపల్లి గ్రామపంచాయతీలో వీబీజీ-రామ్ గ్రామ వికాస్ మ్యాప్, సోషల్ మ్యాప్ కార్యక్రమాన్ని సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, రైతుల అవసరాలు వంటి అంశాలను గుర్తించి గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలను చర్చించారు.
గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించి, అందుబాటులో ఉన్న వనరులు మరియు అవసరాలను మ్యాప్ ద్వారా గుర్తించి భవిష్యత్ అభివృద్ధి పనులకు సమగ్ర ప్రణాళిక రూపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.



కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ ముని నాయక్, ఆశా వర్కర్లు, రైతులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి నా+ఖీ కుస్తీ పోటీలలో సత్తా చాటిన నా"ఖేడ్ మైనారిటీ గురుకుల విద్యార్థులు





**అక్టోబర్ (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి** ఉమ్మడి మెదక్ జిల్లా:
సంగారెడ్డి లో నిన్న రాత్రి వరకు హోరా హోరీగా జరిగిన కుస్తీ పోటీలలో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి నా+ఖీ కుస్తీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. వీరు సంగారెడ్డి లోని అంబేద్కర్ మైదానంలో జరిగినటువంటి జిల్లా స్థాయి కుస్తీ పోటీలలో మంచి ప్రతిభ కనపరచి ఒక బంగారు (ముస్తైప్) , ఐదు స్వర్ణ, (అయాన్, రిజ్వాన్, రెహన్, ఉమర్, అద్నాన్) పథకాలు కైవసం చేసుకున్నారు. అందులో ఒకరు రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావటం జరిగింది. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు పాఠశాల కో-ఆర్డినేటర్ జాకీర్, సంజీవ నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, అజీజ్ మరియు పాఠశాల సిబ్బంది వీరిని ఘనంగా అభినందించారు.

# జ్వరాల నియంత్రణకు నేతివానిపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం.

**మల్దకల్ అక్టోబర్ 1:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామంలో ఇటీవల జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.
వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటిస్తూ జ్వర లక్షణాలు ఉన్న ప్రజలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు మందులను అందజేశారు. జ్వరాలతో బాధపడుతున్న ప్రజలకు తగిన వైద్య సలహాలు అందిస్తూ, ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగు నీటిని రోడ్లపైకి వదలడం వల్ల నీరు నిలిచి దోమల లార్వా పెరిగే అవకాశం ఉందని, తద్వారా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పనికిరాని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని



కోరారు.అలాగే టైర్లలో, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మురుగు కాలువలను శుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బంది సూచించారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.
గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బందికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# 28వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల పట్టణంలోని 28వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన ఇంటిని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు కానుకలు అందజేశారు.

అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ని ఇల్లు నిర్మాణం శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. త గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.....

పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు విడతల వారీగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అనేక ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్



తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ కౌన్సిలర్ జి. చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, నాయకులు జర్నలిస్టు లోకేష్ చారి,వినోద్,రవిరెడ్డి,నరేందర్ రెడ్డి, చిరు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు పర్చగాని గోపి గౌడ్ ని ఆశీర్వదించిన అమరగాని వెంకన్న గౌడ్ పోలీస్ .





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చిన్న మండవ . పర్చగాని గోపి గౌడ్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన శ్రీ అమరగాని వెంకన్న గౌడ్ రాష్ట్ర గౌడ సంఘ నాయకులు, సర్దార్ ణ= తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ ఆధార్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి, శ్రీ కుక్కల నాగేశ్వరరావు గౌడ్ ఆధార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో రైతుల ప్రాణాలకు ముప్పు

- ఆపరేటర్ కరెంట్ లైన్ ఆన్ చేయడంతో నలుగురు రైతులకు స్వల్ప గాయాలు
- వరిగుంతం సబ్‌స్టేషన్ వద్ద రైతుల ఆందోళన..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**సికే న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం, అక్టోబర్ 01 :** విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో నలుగురు రైతులు ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్న ఘటన కొల్చారం మండలం వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతారా అంటూ సీతారాం తండా రైతులు గురువారం వరిగుంతం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు.

బాధిత రైతుల వివరాల ప్రకారం.. సీతారాం తండాలోని సేవాలాల్ గుడి వద్ద ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సుమారు 15 రోజుల క్రితం చెడిపోయింది. దీంతో మరమ్మతులు చేయాలని రైతులు లైన్‌మెన్ బాల్య ను కోరారు. బుధవారం మధ్యాహ్నం బాలయ్య వరిగుంతం సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలంకు ఫోన్ చేసి సమాచారం అందించి, ఎల్సి (లైన్ క్లియర్) తీసుకున్న అనంతరం మరమ్మతు పనులు చేపట్టారు. లైన్‌మెన్‌తో పాటు మరో నలుగురు రైతులు విద్యుత్ స్తంభం ఎక్కారు.

అయితే ఆపరేటర్ శ్రీశైలం ఒక్కసారిగా విద్యుత్ లైన్‌ను ఆన్ చేయడంతో స్తంభంపై ఉన్న రైతులకు ప్రమాదం ఏర్పడింది. అప్పటికే లైన్‌మెన్ బాల్య స్తంభం దిగివచ్చారు. విద్యుత్ ప్రవాహం రావడంతో ఓ రైతుకు స్వల్పంగా షాక్ తగలడంతో గట్టిగా అరుస్తూ స్తంభంపై నుంచి కిందకు దూకాడు. అప్రమత్తమైన మిగతా ముగ్గురు రైతులు కూడా వెంటనే కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.

స్తంభంపై నుంచి కిందకు దూకడంతో రైతులు రమావత్ రాజు, బాల్‌సింగ్, రెడ్యా, నందులకు స్వల్ప గాయాలయ్యాయి. ఒక్కసారిగా జరిగిన ఘటనతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తోటి రైతులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరగా ఉన్నది అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఏఈ హైమద్ అలీ తెలిపారు.

# పనులు గోరంత ఖర్చులు కొండంత!

- పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి
- కార్యదర్శి గ్రామ సర్పంచ్ కుమ్ముక్కు
- టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండు ప్రశాంత్ తేజ ధ్వజం



**సికె న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం, అక్టోబర్ 01 :** చేసిన పనులు గోరంత ఖర్చు కొండంత అన్నట్టు మండలం లోని వరిగుంతం పంచాయతీ తీరు తయారైంది. పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ యో హన్ కుమ్మకై ఎవరికి ఎంత దోచుకున్నంత అన్నట్టు వారు ఇష్టానుసారంగా గ్రామపంచాయతీ నిధులను డ్రా చేసుకొన్నారు. ఇట్టి విషయం పై కొల్చారం మండలం వరిగుంతం గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని టీఆర్ఎస్ యువ నాయకుడు దండు ప్రశాంత్ తేజ ఆరోపిస్తూ డిమాండ్ చేశారు. గ్రామంలో పనులు చేపట్టకుండానే చేపట్టినట్లు రికార్డులు చూపిస్తూ పంచాయతీ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తు దుర్వినియోగం పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 1, 2026న ఖర్చు వివరాలు పేర్కొనకుండా సరస్వతి పేరుతో రూ.1,23,281, ఆగస్టు 4న పుట్లగళ్ల సువర్ణ పేరుతో రూ.1,83,089 డ్రా చేసినట్లు ఆరోపించారు. గ్రామంలో ఎస్ఈడీ బల్బులు ఏర్పాటు చేసినట్లు చూపిస్తూ ఆగస్టు 4న రూ.1,25,721,సెప్టెంబర్ 22న ఎస్ఈడీ బల్బులు, క్లాంపులు, వైర్ కొనుగోలు చేసినట్లు చూపిస్తూ రూ.44,900 డ్రా చేశారని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మోటార్ రిపేర్, పారిశుధ్య వాహనం డీజిల్ ఛార్జీలు, పైప్లైన్ లీకేజీల మరమ్మతులు, గడ్డి మందు పిచికారీ తదితర పనుల పేరుతో పుట్లగళ్ల సువర్ణ పేరుపై రూ.1,25,454 డ్రా చేసినట్లు ప్రశాంత్ తేజ ఆరోపించారు. పనులు చేపట్టకుండానే తప్పుడు లెక్కలు చూపిస్తూ పంచాయతీ నిధులు ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజావాణిలో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వరిగుంతం గ్రామాన్ని సందర్శించి పంచాయతీ నిధుల వినియోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని దండు ప్రశాంత్ తేజ విజ్ఞప్తి

## మహిళలకు క్యాతన్ పల్లి గ్రామంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కె.గోవిందు,ఓ ఎం ఎఫ్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆజమ్మ

**స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి**



**నారాయణ పేట జిల్లా అక్టోబర్ 01,(సి.కే న్యూస్):** దామరిగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆజమ్మ,గ్రామ సర్పంచ్ కె.గోవిందు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ..ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలకు ఈ శిక్షణను అందించనున్నారు.

మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ద్వారా మహిళలు కుట్టుపనిలో నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో సొంతంగా ఉపాధి అవకాశాలను ఏర్పరచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు సాధికారతకు ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మండల సమన్వయకర్త ఆశమ్మ, పంచాయతీ కార్యదర్శి సీతబాయి,వార్డు సభ్యులు,ప్రతినిధి టి.హన్మంతు,మండల ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సోషల్ మ్యాప్.. ప్రజల భాగస్వామ్యానికి కొత్త అడుగు



**తప్పట్ల మురుసు గ్రామంలో వి.బి.-జీ రామ్‌జీ సోషల్ మ్యాప్ ఆవిష్కరణ**

**గట్టు, అక్టోబర్ 1:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పట్ల మురుసు గ్రామంలో వి.బి.-జీ రామ్‌జీ (ఎదీ–+ =ూవీ–+) సోషల్ మ్యాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, వివిధ ప్రాంతాల పరిస్థితులను చిత్రపటం రూపంలో రూపొందించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

గ్రామంలోని ఇళ్లు, రహదారులు, తాగునీటి వసతులు, విద్యుత్ సదుపాయాలు, పాఠశాలలు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలను సోషల్ మ్యాప్ ద్వారా గుర్తించి వివరించారు. ఈ విధానం ద్వారా గ్రామంలో ప్రస్తుతం ఉన్న వసతులు, ఇంకా అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు, గ్రామస్తులు తెలిపారు.

కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ పరిస్థితులు, మ్యాప్‌లో పొందుపరిచిన అంశాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి చర్యలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రజల అభిప్రాయాలు, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యమని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధికి ప్రణాళిక రూపొందించడంలో సోషల్ మ్యాప్ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం కొనసాగాలని కోరారు.

## ఎల్కూర్‌లో సోషల్, రిసోర్స్ మ్యాప్‌కు శ్రీకారం.





**మల్దకల్ అక్టోబర్ 1:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలం ఏల్కూర్ గ్రామంలో గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికే లక్ష్యంగా గ్రామపంచాయతీలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వనరులు, ప్రజల అవసరాలు, ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రజలకు వివరించారు.

కార్యక్రమంలో సర్పంచ్ పి. వినోద్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సుభావతి, ఉప సర్పంచ్ తిమ్మప్ప, వార్డు సభ్యులు, టీఏ నరేష్, వెటర్నరీ రాము, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సింధుజ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో నూతన శ్రీ సింధుజ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. నూతన సింధుజ హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది .

ఎమ్మెల్యే కి, డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు .

హాస్పిటల్ లో ఎమ్మెల్యే మొదట బిపి చెకప్ చేయించుకోవడం జరిగినది.

డాక్టర్ గారితో మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , మాజీ సర్పంచ్ సిద్ధి రామప్ప, నాయకులు ఆలీ రాజ గౌడ్ , రాజప్ప గౌడ, ఆనంద్, నరసింహులు యవ నాయకులు మహబూబ్, వినోద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా పంచాయతీ అధికారి గా భాధ్యతలు చేపట్టిన జి.వినోద్ కుమార్ ను ఘనంగా సత్కరించిన గురు పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్ న

**మధిర అక్టోబర్ 01(సికె న్యూస్)ప్రతినిధి.** ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కొత్తపల్లి గురుప్రసాద్ సారథ్యంలో ఘనంగా సన్మానించారు, కలెక్టర్ కార్యాలయం లో వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువా తో సత్కరించారు, ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా టీజీవో ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, స్టాటాస్టకల్ అధికారి పొట్టపింజర రామయ్య, సీనియర్ యండివో తేళ్ళూరి శ్రీనివాస్ రావు, రిటైర్ ఏయసై మడుపల్లి బాబు, యంఈయఫ్ గౌరవాధ్యక్షులు తేళ్ళపుట్ట జమలయ్య,రిటైర్ ఎక్సైజ్ యసై టేకుమట్ల వెంకయ్య, రిటైర్ హెడ్మాస్టర్ బొడ్డు కృష్ణయ్య, రిటైర్ హెడ్మాస్టర్ వంకాయల జగదీష్ కుమార్, సీనియర్ నాయకుడు గొల్లమందల నర్సయ్య,వెల్లంకి బాబు రావు, అసిస్టెంట్ స్టాటాస్టికల్ అధికారి కేటీఆర్ (కొల్లి తిరుపతి రావు) తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజాన్ని అపవిత్రతకు గురి చేస్తే సహించేది లేదు

- నకిలీ విలేకరులపై తక్షణ చర్యలు తీసుకోవాలి
- జవహర్ నగర్ సిఐకు వినతి పత్రం అందజేసిన స్థానిక విలేకరులు
- సానుకూలంగా స్పందించిన జవహర్ నగర్ సిఐ సైదులు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మీడియా పేరుతో ఎలాంటి గుర్తింపు లేని పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ ఐడి కార్డులు సృష్టించి పవిత్రమైన జర్నలిజాన్ని అపవిత్రత పాలు చేస్తున్న అసంఘకశక్తులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఇతర ప్రాంతాల నుంచి విలేకరులమంటూ నిర్మాణాల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరుల పై తక్షణ చర్యలు తీసుకోవాలని జవహర్ నగర్ స్థానిక విలేకరులు గురువారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ సైదులను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జవహర్ నగర్ లో నకిలీ విలేకర్ల బెడద ఎక్కువైందని వీటిని అరికట్టేందుకు స్థానిక విలేఖరులందరూ కలిసికట్టుగా సీఐని కలిసి వినతిపత్రంఅందజేశామన్నారు. జవహర్ నగర్ డేట్ లైన్ తో వార్తలు రాసే విలేకరులతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే విలేకరులను గుర్తించి త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఇష్టానుసారంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ బెదిరింపులకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని విలేకరులు హెచ్చరించారు దీనిపై ముందస్తుగా సిఐకి సమాచారం అందించామని త్వరలోనే పూర్తిస్థాయి కార్యచరణ చేపడతామన్నారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ బెదిరింపులకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేశామని వారిపై కచ్చితంగా పోలీసు కేసు నమోదు చేసే విధంగా చర్యలు.తీసుకుంటామన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన లేక వార్తలు రాయక ఎక్కడి నుంచో వచ్చి వసూళ్లకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఇక ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సుదూర ప్రాంతాల నుంచి జవహర్ నగర్ వచ్చి ఇక్కడ బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా వసూలు చేస్తున్న నకిలీ విలేకరులకు సహకరిస్తున్న వారికి సైతం తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు తదితరులు నిబద్ధతతో పనిచేసే విలేకరులకు సహకరించాలని కోరారు.ం

## లోకుర్తి దళితుల ఇళ్ల కూల్చివేత తహసీల్దార్ కార్యాలయం ముట్టడి - పెత్తందార్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- ఇళ్లకు రక్షణ కల్పించాలని తహసీల్దార్ కు వినతి
- గ్రామంలో గిర్దవారి శ్రవణ్ కుమార్ విచారణ నిర్వహణ



**నారాయణ పేట జిల్లా అక్టోబర్ 01,(సి కే న్యూస్):** దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామంలో దళితుల ఇండ్లను కూల్చివేసి, ఆ భూమి తమదంటూ దళితులపై దౌర్జన్యానికి దిగిన లోకూర్తి పెత్తందార్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ధర్నా నుద్దేశించి సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న దళితుల గుడిసెలు కూల్చిన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా బాధిత దళితుల కూల్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామం ఏర్పడ్డనాటినుండి వందల సం రాలుగా ఇళ్లు,గుడిసెలలో నివాసముంటున్న దళితులను గ్రామ పెత్తందారులు తమకు పట్టా ఉందనే నెపంతో గుడిసెలను కూల్చిన పెత్తందారుల ను చట్టప్రకారం శిక్షించాలన్నారు వారిపేరా ఉన్న పెట్టభూమినుండి వారి పేర్లను తొలగించాలని డిమాండ్ చేసారు.ధర్నా అనంతరం దామరగిద్ద తహసీల్దార్ తిరుపతయ్య కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు. తహశీల్దార్ మాట్లాడుతూ ఈ రోజే గ్రామానికి గిర్దవారిని పంపించి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. లిలిలోకుర్తి గ్రామాన్ని గిర్దవారి శ్రవణ్ పంచనామ నిర్వహించారు, సాయంత్రం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు గ్రామాన్ని సందర్శించి దళితులతో ,గ్రామ పెద్దలతో మాట్లాడి సమాచారం తీసుకున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,రైతుసంఘం జిల్లాకార్యదర్శి అంజిలయ్య, దళిత బహుజన కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మాలల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు, సిపిఐ (ఎమ్ ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి జోషి,వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్,విజయ్ బాబు, రైతుసంఘం మండల కార్యదర్శి నర్సిములు, డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, కెవిపిఎస్ నాయకులు మల్లేష్, సంజీవ్,వెంకటేష్,బాలకిష్టప్పఏఐయుకేఎస్ జిల్లా కోశాధికారి తాయప్ప, లోకుర్తి దళితులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత,ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

- మండల కేంద్రంలో పెంట కుప్పల తొలగింపు..
- పారిశుధ్యంపై పెద్దేముల్ గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి
- పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి,అక్టోబర్ 01:**గ్రామ పరిశుభ్రత, ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప తెలిపారు.గురువారం పెద్దేముల్ గ్రామ పంచాయతీ పరిధిలోని తాండూరు--సంగారెడ్డి ప్రధాన రహదారి మార్గంలో బీసీ కాలనీ వద్ద రోడ్డుకు ఎడమ వైపున పేరుకుపోయిన పెంట కుప్పలను గ్రామ ఉపసర్పంచ్ డివై.ప్రసాద్,గ్రామ వార్డు సభ్యుడు ఎం.ఆంజనేయులు గ్రామపంచాయతీ కారోబార్ పూరుగుర్తి నర్సిరెడ్డిలతో కలిసి జేసీబీ సహాయంతో తొలగింప చేశారు.ఈ సందర్భంగా పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ...వర్షాకాలంలో పారిశుధ్య లోపాల కారణంగా అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.రహదారుల వెంట,బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం,వ్యర్థాలను వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దవచ్చని లాలప్ప అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ ఉపసర్పంచ్ డివై.ప్రసాద్,గ్రామ వార్డు సభ్యుడు ఎం.ఆంజనేయులు,గ్రామ పంచాయతీ కారోబార్ పూరుగుర్తి నర్సిరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండల స్థాయి సమిక్ష సమావేశం



**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, అక్టోబర్ 1: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సూచించారు.

గురువారం చింతకాని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి అంబటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సుమారు 1,500 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు.

రైతులు పండించిన పెసర పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

అదేవిధంగా నవంబర్ 19న మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని . ఈ పథకానికి సంబంధించిన వివరాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను కోరారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో మండల పరిధిలో ఖమ్మం నుంచి బోనకల్లు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నాలుగు లైన్ల రహదారి మంజూరైందని , మండలంలోని వివిధ గ్రామాల్లో జజ, దీ రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మహిళలకు ఇందిరా డైరీ ద్వారా గేదెల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి సర్వేలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అంబటి వెంకటేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రజలకు రూ.5 లక్షల బీమా పథకాన్ని అందించే కార్యక్రమాన్ని చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

పూర్తిస్థాయి నివేదికలు అందజేయాలి

ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ మాట్లాడుతూ.. రాబోయే సర్వసభ్య సమావేశానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు తమ పూర్తిస్థాయి నివేదికలను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు.

ఈ సమావేశంలో వీణా చుంచు శ్రీనివాసరావు, వీ=ా కరుణశ్రీ, =ా× జి. నరేష్,=ూా సతీష్, వెలుగు ఏపీఎం నాగ పుల్లారావు, పంచాయతీరాజ్ ఏఈ రాంబాబు, రఘు, ఇరిగేషన్ =ాజు మహేష్, హౌసింగ్ =ాజు సుప్రియ, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్య అధికారి రంజీ శ్రీనివాస్, =ఎదీ ఏఈ ప్రవీణ్, =బౌ ఏఈ కిరణ్మయి, నాగులవంచ సహకార సంఘం అధ్యక్షుడు నల్లమోతు శేషగిరిరావు, చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, కోమట్లగూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు, తిరుమలపురం సర్పంచ్ చేపలమడుగు వీరబాబు, జగన్నాధపురం సర్పంచ్ తల్లూరి స్వప్న, బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు, నాగిలిగుండ సర్పంచ్ ఏపూరి పద్మ, అనంతసాగర్ సర్పంచ్ జడ ప్రమీల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని అధిగమించి డాక్టరేట్ సాధించిన దూసకల్ ముద్దుబిడ్డ

**పట్టుదల, కృషితో ఉన్నత శిఖరాలకు చేరుకున్న డాక్టర్ సంగెం ప్రభాకర్**

**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 1:**ఫరూఖ్‌నగర్, పేదరికం, ఆర్థిక ఇబ్బందులు తన లక్ష్యానికి అడ్డంకులు కాకుండా పట్టుదలతో విద్యను కొనసాగించి దూసకల్ గ్రామానికి చెందిన సంగెం ప్రభాకర్ డాక్టరేట్ పట్టా సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో అత్యున్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచారు.దూసకల్ గ్రామానికి చెందిన సంగెం సుశీల, బుచ్చయ్య దంపతుల కుమారుడైన ప్రభాకర్ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన లక్ష్యాన్ని వదలకుండా విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. నిరంతర శ్రమ, గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉన్నత విద్యను పూర్తిచేసి డాక్టరేట్ పట్టా సాధించారు.ప్రతిష్టాత్మక హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన 26వ స్నాతకోత్సవ వేడుకల్లో డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ



ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ అనురాధ, డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ చేతుల మీదుగా డాక్టర్ సంగెం ప్రభాకర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. డాక్టరేట్ పట్టా అందుకున్న ఈ రోజు తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైనదని తెలిపారు. ఈ విజయం తన ఒక్కరి కృషి ఫలితం మాత్రమే కాదని, తనపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరి ప్రేమ, త్యాగం, ప్రోత్సాహం, ఆశీర్వాదాల ఫలితమని పేర్కొన్నారు. తన విద్యా ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పేదరికం తన చదువుకు అడ్డంకిగా మారకుండా ముందుకు సాగిన ప్రభాకర్ విజయం దూసకల్ గ్రామ యువత, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన తన విజయంతో చాటిచెప్పారు.డాక్టర్ సంగెం ప్రభాకర్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా దూసకల్ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.“కష్టం ఎంత పెద్దదైనా.. లక్ష్యం ముందు అది చిన్నదే. పట్టుదలతో అడుగులు వేస్తే విజయం తప్పక సొంతమవుతుంది” అనే సందేశాన్ని ప్రభాకర్ విజయ ప్రస్థానం చాటిచెబుతోంది.

## మీడియాను అవమానిస్తే సహించం

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ క్షమాపణ చెప్పాలి: స్థానిక మీడియా ప్రతినిధులు**

**సి కే న్యూస్ షాద్ నగర్: అక్టోబర్ 1:**సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం నిర్వహించిన బహిరంగ సభలో మీడియాపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ చేసిన వ్యాఖ్యలపై స్థానిక మీడియా ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియా అమ్ముడుపోయిందని, అధికార పార్టీకి చెందిన వారు డబ్బులు ఇచ్చి మీడియాను ప్రభావితం చేశారని వ్యాఖ్యానించడం జర్నలిస్టుల గౌరవాన్ని కించపరిచేలా ఉందని వారు పేర్కొన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక మీడియా నిరంతరం పనిచేస్తోందని మీడియా ప్రతినిధులు తెలిపారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు సమస్యపై కూడా ప్రజల ఇబ్బందులను, స్థానికుల ఆందోళనలను అనేక సందర్భాల్లో వార్తల రూపంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు.డంపింగ్ యార్డు సమస్యకు సంబంధించి స్థానిక నాయకులు, ప్రజా సంఘాలు నిర్వహించిన కార్యక్రమాలు, వినతిపత్రాలు, ఆందోళనలు, ప్రజల అభిప్రాయాలను కూడా స్థానిక మీడియా ఎప్పటికప్పుడు ప్రచురించిందని వారు తెలిపారు.అయితే బహిరంగ సభలో మీడియాపై వ్యాఖ్యలు చేసిన సమయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అక్కడే ఉన్నప్పటికీ, స్థానిక మీడియా ప్రతినిధులు అలాంటి వారు కాదని స్పష్టం చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల గౌరవాన్ని కించపరిచే విధంగా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని మీడియా ప్రతినిధులు అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్థానిక మీడియా ప్రతినిధులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను ప్రశ్నించే మీడియాపై నిరాధార ఆరోపణలు చేయకుండా, జర్నలిస్టుల మనోభావాలను గౌరవించాలని వారు కోరారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు సమస్యపై స్థానిక మీడియా ఇప్పటివరకు ప్రచురించిన వార్తలు, స్థానిక నాయకులు మరియు ప్రజా సంఘాల కార్యక్రమాలను పరిశీలిస్తే మీడియా ప్రజా సమస్యలను ఏ విధంగా వెలుగులోకి తీసుకువచ్చిందో స్పష్టమవుతుందని వారు పేర్కొన్నారు.

